జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

మంగళవారం 14-10-2025 పేజీలు : 8



## ఫేక్ యాప్‌లతో ప్రజలను మోసం చేస్తున్న కేటుగాళ్ళు

-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

మిగతా 7లో...



# మద్యం వ్యాపారుల సిండికేట్..

- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి - టెండరు దక్కించుకునేందు వ్యూహం

కరీంనగర్ బ్యూరో అక్టోబరు 13: రాష్ట్ర ప్రభుత్వం మద్యం టెండరు 2025-27లో భాగంగా జిల్లాలో 32 దుకాణాలకు ప్రక్రియ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. ఈ నెల 18 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. పట్టణంలో మద్యం వ్యాపారంలో కింగ్‌మేకర్లుగా ఎదిగిన కొంత మంది ముఠాగా ఏర్పడి గ్రూపులను ఏర్పాటు చేశారు. ఈ వ్యాపారులే ఆసక్తి ఉన్న వారితో అప్పులిచ్చి పెట్టుబడులు పెట్టిస్తున్నారు. మూడు లక్షల రూపాయల నగదు ఇచ్చి టెండరు వేసేట్టు పలు రహస్య ఒప్పందాలు చేస్తున్నారు. ఇందుకు పలుమార్లు సమావేశాలు ఏర్పాటు చేశారు. ఆసక్తి ఉన్న వారు ఈ గ్రూపుల్లో చేరుతున్నారు. అయితే ఇందుకు పెట్టుబడి వీరిదే, టెండరులో దుకాణం వస్తే వీరు చెప్పిన నిబంధనలు తప్పకుండా పాటించాల్సిందే. వీరు ఎవరికి దుకాణం ఇవ్వాలన్న వారికి ఇవ్వాల్సిందే. ఒకవేళ దుకాణం రాకపోతే పెట్టుబడి డబ్బులు వాయిదా పద్ధతిలో ఇచ్చేటట్టు ఒప్పందం చేసుకుంటున్నారు. మద్యం వ్యాపారుల మాయాజాలం ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.




## హత్య,హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్టు

- ఈ నెల 7న గర్షకుర్తిలో వృద్ధ దంపతులపై హత్యాయత్నం
- దొంగిలించిన బంగారు ఆభరణాలు,మత్తు మాత్రలు స్వాధీనం

మిగతా 8లో...



## గ్రామీణ యువతకు ఉపాధి కల్పనకు మంథనిలో రూ.40కోట్లతో ఏటీసీ సెంటర్

పుట్టపాకలో శ్రీపాద స్మారక బస్ షెల్టర్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

6లో...

## మండల రైతుల కు పోలీసు వారి విజ్ఞప్తి

**ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి**



**ఎల్లారెడ్డిపేట (అక్టోబర్13) ప్రజాజ్యోతిః** ఎల్లారెడ్డిపేట మండల వాసులకు పోలీసు వారి విజ్ఞప్తి రైతులు పండించిన ధాన్యాన్ని రోడ్లపైన ఆరబెట్టుకోవడం వలన రాత్రి సమయాల్లో వాటిని గ్రహించలేక రోడ్డుపై బండారాయులు ఉండడం వలన వాహన శోధకులు తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కాబట్టి ధాన్యాలు ఆరబెట్టే వద్దని ఎస్ఐ రాహుల్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఆరాపెట్టినచో ప్రమాదాల కారణమైన అయితే అట్టి యజమానిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## యూనిసెఫ్ కార్యక్రమాలపై సమీక్ష



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 13( ప్రజాజ్యోతి)ః**
యూనిసెఫ్ సహకారంతో రానున్న రోజుల్లో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా జిల్లాలో చేపట్టే వివిధ కార్యక్రమాలపై ఆ సంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశమయ్యారు. ఈనెల 15న గల గ్లోబల్ హ్యాండ్ వాష్ డే, స్వచ్ఛ హరిత విద్యాలయాల నమోదు, అంగన్వాడీలు, ఆరోగ్య కేంద్రాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం మెరుగుపరచడం వంటి విషయాలపై ప్రతినిధులతో చర్చించారు. జిల్లాలో పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. స్వచ్ఛ హరిత విద్యాలయాల నమోదులో భాగంగా జిల్లాలోని పాఠశాలల్లో విజయవంతంగా సాగుతున్న విటమిన్ గార్డెన్ గురించి తెలియజేయాలని అన్నారు. సమావేశంలో యూనిసెఫ్ వాష్ స్పెషలిస్ట్ ఆర్లికట్టి వెంకటేష్, కన్సల్టెంట్ ఫణీంద్ర, స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా సమన్వయ కర్తలు వేణు, రమేష్ పాల్గొన్నారు.

## పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**



**జగిత్యాల క్రైమ్, అక్టోబర్ 13,ప్రజాజ్యోతిః**పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్బంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ (ఎస్సయ్ రైటింగ్ కాంపిటీషన్) నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చుఅని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని , ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది అంతే కాకుండా జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయి.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా,రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని ఎస్పి సూచించారు.వ్యాసరచన అంశం (ఎస్సయ్ టాపిక్):డ్రగ్స్ మేనస్: రోల్ అఫ్ పోలీస్ ఇన్ ప్రివేన్షన్ అండ్ హౌ స్టూడెంట్స్ క్యాన్ స్టే అవే ఫ్రమ్ డ్రగ్స్ (డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు)
**పోటీలో పాల్గొనే విధానంః**1. కింద ఇవ్వబడిన లింక్‌పై క్లిక్ చేసి పాల్గొనండి:. మీ పేరు, విద్యార్హత ఇతర వివరాలు నమోదు చేయండి.
3. వ్యాసాన్ని పేపర్‌పై రాసి, దానిని చిత్రం (ఇమేజ్) లేదా పిడిఎఫ్ ఫార్మాట్‌లో (500 పదాలు మించకూడదు) అప్‌లోడ్ చేసి సబ్మిట్ చేయండి

## ఈటల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులకు పిర్యాదు




**ఇల్లందకుంట, అక్టోబర్13 ( ప్రజాజ్యోతి ):**
మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై బిజెపి నాయకులు దెబ్బట రాజు ఆధ్వర్యంలో ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో రూరల్ సిఐ లక్ష్మీ నారాయణ, ఎస్సై క్రాంతి కుమార్ లకు బిజెపి నాయకులు సోమవారం ఫిర్యాదు చేశారు. గత మూడు రోజుల నుండి ఈటల రాజేందర్ పై టిఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా అనుచిత వాక్యాలు చేస్తూ సోషల్ మీడియాలో పరువు కి భంగం వాటిల్లే విధంగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.. టిఆర్ఎస్ నాయకులు ఈటల రాజేందర్ యొక్క అండదండలతో ఆర్థికంగా పైకి వచ్చి సహాయం మర్చిపోయారని మండిపడ్డారు.. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫిషరీష్ జిల్లా మాజీ చైర్మన్ బోయిని నారాయణ, రేణికుంట్ల కుమార్, సతీష్ యాదవ్, ఉప్పు దుర్గయ్య, బీనవేని అనిల్, రేనుకుంట్ల లచ్చయ్య, కొత్త శ్రీనివాస్, రామంచ సంపత్ పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ మండల స్థాయి చెస్ పోటీలలో గెలుపొందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**ముస్తాబాద్: అక్టోబర్ 13( ప్రజా జ్యోతి )ః**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్తాబాద్ లో. సోమవారం జరిగిన ఎస్ జి ఎఫ్ మండల స్థాయి చెస్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్తాబాద్ కు చెందిన ముగ్గురు విద్యార్థులు.ఉత్తమంగా రాణించి అండర్ 17 బాలికల విభాగం నుండి పదవతరగతి కి చెందిన నీరటి హర్షిని..బాలుర విభాగం లో పదవ తరగతి చెందిన ఎండి ఇర్ఫాన్, అదేవిధంగా అండర్ 14 బాలికల విభాగంలో ఏడవ తరగతి కి చెందిన గురుకు మనస్విని ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మరాజ రెడ్డి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్ తెలిపారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**ముస్తాబాద్: అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)ః**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సోమవారం రోజున ముఖ్యమంత్రి చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాలిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సోమవారం పాలభిషేకం చేశారు ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి గత ప్రభుత్వం ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయలు ఇస్తానని మోసం చేసిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వచ్చే వంద సంవత్సరాల వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దక్షిణ కాశీ వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చి ఈనాడు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చొరవతో సీఎం రేవంత్ రెడ్డ, ఆ దిశగా ముందడుగులు వేస్తుంటే ఈ బీజేపీ ఓర్వకుండా అనవసర రాద్ధాంతం చేస్తుందిని అన్నారు, కేవలం మతం పేరుతో ప్రజల మధ్యలో చిచ్చులు పెట్టి రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం ఇకనైనా మానుకోవాలి ఖబర్దార్ బిజెపి నాయకుల్లారా. రాజన్న ఆలయ అభివృద్ధికి కేంద్రం నుంచి ఒక్క రూపాయి తేవడం చాతకాదు కానీ ఆలయ అభివృద్ధిపై అబాండాలు వేస్తున్నారా మీరా నిజమైన హిందువులు? చిత్తశుద్ధితో శృంగేరి పీఠాధిపతులచే శాస్త్రబద్ధంగా ఆలయ అభివృద్ధిని చేపడుతున్న మేము కదా రా నిజమైన హిందువులం అని అన్నారు,ఆలయ అభివృద్ధిలో భాగంగా పెద్ద పెద్ద పిల్లర్లు వేస్తారు కావున అక్కడ భక్తులకు ఇబ్బంది కలుగుతుంది అనే ఉద్దేశంతో రాజన్న గర్భగుడిలో ఏకాంత సేవలు జరుగుతూనే ఉంటాయి,భక్తుల యొక్క మొక్కులు మరియు ఆర్జిత సేవలు భీమేశ్వరాలయంలో చేసుకోవచ్చు,అని సకల సౌకర్యాలతో భీమేశ్వర ఆలయంలో ఏర్పాటు చేశారు, దానిని తప్పుపడుతూ వ్యాఖ్యలు చేయడం నిజంగా సిగ్గుచేటు అన్నారు, ఇంతకుమునుపే బిజెపి వాళ్లను ఆలయ అధికారులు ఆలయంలోకి తీసుకెళ్లి మరి రాజన్నకు అన్ని సేవలు యధాతథంగా నడుస్తున్నాయి. అని చూపించి వారి యొక్క అన్ని సందేహాలను నివృత్తి చేసినా కూడా కేవలం రాజకీయ లబ్ధి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. అన్నారు, ఇకనైనా ఇలాంటి పిచ్చి పిచ్చి ప్రకటనలు మానుకోవాలి బండి సంజయ్ మీ హొదాకు తగ్గట్టు ప్రవర్తించండి అని హితవు పలికారు, ప్రజా ప్రభుత్వంపై ప్రజల నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఎన్ని శాపనార్థాలు పెట్టిన అరిచి గోల పెట్టిన దేవుడు అన్ని గమనిస్తున్నాడు ధర్మం న్యాయం మావైపే ఉంది అన్నారు,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజలు మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ను కలిసిన గంగపుత్రులు



**జగిత్యాల, అక్టోబర్ 13,ప్రజాజ్యోతి :**
జగిత్యాల పట్టణంలోని ఉప్పర్ పెట్ కండ్లపల్లి చెరువు కట్ట గత కొన్ని రోజుల క్రితం కుంగడం,పగుళ్లు రావడం గురించి అధికారులకు విన్నవించుకున్నా కానీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని సోమవారం రోజున గంగపుత్రులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు ఈ చెరువు కట్టకు ఒకవేళ ఏమైనా జరగరానిది జరిగితే తీవ్ర పంట నష్టం, ప్రాణ నష్టం ఆస్తి నష్టం ఉంటుంది అని సోమవారం రోజున జరిగిన ప్రజావాణిలో స్థానిక గంగపుత్రులు కలెక్టర్ బి.సత్యప్రసాద్ ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక అవసరాలకు ఇసుకను ఇవ్వండి కలెక్టర్కి వినతిపత్రం అందించిన సిరిసిల్ల పట్టణ భాజపా శ్రేణులు



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి ):** సిరిసిల్ల పట్టణంలోని భవన నిర్మాణ రంగంలో స్థానిక అవసరాలకు ఇసుక ఇవ్వకపోవడం వల్ల పని లేక భవన నిర్మాణ కార్మికులు పస్తులు ఉండే పరిస్థితి ఉందని భాజపా శ్రేణులుతెలుపుతూ రాజన్న సిరిసిల్ల కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు రాష్ట్ర ప్రభుత్వము ఇందిరమ్మ ఇల్లు పేరుతో ( ప్రధానమంత్రి ఆవాస్ యోజన స్కీం క్రింద ) పేదలకు ఇల్లు కేటాయించి వారి పాత ఇళ్ళను కూల్చివేసి నూతన ఇల్లు కట్టుకోవడానికి అనుమతి పత్రాలు ఇచ్చిందని వారు పాత ఇండ్లను కులగొట్టుకొని నూతన ఇల్లు నిర్మాణంలో భాగంగా వారికి కేటాయించిన ఇసుక ఇవ్వకుండా ఇంటి నిర్మాణాలు అన్ని ఆగిపోవడంతో పేద ప్రజలు ఎటు కాని పరిస్థితిలో ఉన్నారని కాబట్టి మీరు సిరిసిల్ల పట్టణ అవసరాలకు ఇందిరమ్మ ఇళ్లకు మరియు ఇతర భవన నిర్మాణాలకు ఇసుకను స్థానిక మానేరు వాగు నుండి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి గాను ఒక ట్రాక్టర్ కు ? 1500/- రూపాయలు, భవన నిర్మాణాలకు గాను ఒక ట్రాక్టర్ కు ? 2,000/- రూపాలుగా నిర్ణయించి స్థానిక భవన నిర్మాణ అవసరాలకు ఇసుక ఇప్పించగలరని కోరారు జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి శిరస్వాల్ కైలాష్, ఎనగంటి నరేష్, గుడ్ల విష్ణు, కోడం రవి, సుంకోజు రమేష్ చారి, దాసరి వెంకటేష్, గాజుల సదానందం, దూడం శివప్రసాద్, తాటిపాముల సత్యం, ఎర్రం విజయరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో పోలీస్ హౌసింగ్ బోర్డ్ మాజీ చైర్మన్ కొల్లేటి దామోదర్



**వేములవాడ, అక్టోబర్ 13, (ప్రజాజ్యోతి):** శ్రీ రాజరాజేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డ్ మాజీ చైర్మన్ కొల్లేటి దామోదర్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కును చెల్లించారు. దర్శనం అనంతరం వేద పండితులు వారిని ఆశీర్వదించి, స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా కొల్లేటి దామోదర్ శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి అన్నపూర్ణ నిత్యాన్న సత్రం సందర్శించి, వారి ఆతిథ్యం స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వేములవాడ రాజరాజేశ్వర స్వామి పేదల దేవుడని, దేవాలయ త్వరగా అభివృద్ధి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వానికి సూచించారు. అన్నపూర్ణ సత్రం ఆర్యవైశ్య భక్తులకు సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ వాణి పవన్ దంపతులు చేసే సేవలను అభినందిస్తూ, సత్రం అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొల్లేటి దామోదర్ ని సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ వాణి పవన్ కుమార్ దంపతులు శాలువాతో సన్మానించి, స్వామివారి చిత్రపటాన్ని ప్రసాదమును అందజేశారు.

# భక్తుల విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తాం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్-భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్ల పరిశీలన**



**వేములవాడ, అక్టోబర్ 13, (ప్రజాజ్యోతి):** వేములవాడరాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సోమవారం భీమేశ్వర ఆలయంలో తుది దశకు చేరిన ఏర్పాట్లను ఆలయ అధికారులతో కలిసి పరిశీలించారు.వారు మాట్లాడుతూ రాజన్న ఆలయం అభివృద్ధి విస్తరణ చేపడుతున్న నేపథ్యంలో భక్తులకు స్వామి వారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీలుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయ భక్తుల వసతులపై ప్రత్యేక దృష్టి సారించి రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు సాగుతున్నాయని తెలిపారు. విస్తరణ సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అతి ప్రాచీనమైన అత్యంత విశిష్టత కలిగిన భీమేశ్వర ఆలయంలో భక్తుల దర్శనాలు ఆర్జిత సేవలను ఇప్పటికే ప్రారంభం చేసుకోవడం జరిగిందన్నారు. రాజన్న ఆలయం బంద్ అనేది ఆ వాస్తవమని, ప్రతినిత్యం రాజన్నాలయంలో స్వామివారికి నిత్య పూజలు ఏకాంతంగా జరుగుతాయన్నారు. రాజన్న ఆలయంలో పనులు జరిగే క్రమంలో భీమేశ్వరాలయంలో ప్రత్యేకంగా దర్శనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తాం అన్నారు.వారి వెంట ఈవో రమాదేవి ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్,ఆలయ ఇన్చార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# కారు బైకు డి ఇద్దరికీ గాయాలు




**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కోరుట్ల పేట గ్రామ సరిహద్దులోని సర్వాయి పల్లె దగ్గర పెట్రోల్ బంక్ సమీపంలో కారు బైకు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు గంభీరావుపేట మండలం నాగంపేటకు గ్రామానికి చెందిన శ్రీనివాస్, రాజేశ్వరరావు నగర్ కి చెందిన సర్వయ్యలు గాయపడ్డారు. వారిని స్థానిక ఎల్లారెడ్డిపేట ప్రైవేట్ ఆస్పత్రిలో తరలించారు.

# ప్రజావాణి"కి 271దరఖాస్తులు



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** సోమవారం నిర్వహించినప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 271 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల పై సమీక్ష



**కరీంనగర్టౌన్, అక్టోబర్ 13( ప్రజాజ్యోతి):** నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఈ నెలాఖరు వరకు విభిన్న కార్యక్రమాల ద్వారా మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై కళాశాలల నిర్వాహకులతో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్రాంబాబు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సమావేశం నిర్వహించారు.మత్తు పదార్థాల అనర్థాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల నిర్వాహకులకు సూచించారు. డ్రగ్స్ అనర్థాలపై విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ వంటి పోటీలు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ డి ఆర్ డి ఓ రవికిరణ్, వివిధ కాలేజీ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీల పోషకాహారం ఎంతో అవసరం

**సిడిపిఓ ఉమారాణి**



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో పోషణ మాసోత్సవం సంబరాలు అంగడి వాడి పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి ,గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్న ప్రాసన లు సోమవారం రోజు గొల్లపల్లి సెక్టార్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల కింద పిల్లలకు తల్లులకు గొల్లపెల్లి రైతు వేదికలో పోషణ సంబరాలను ఐసిడిఎస్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారిని ఉమారాణి మాట్లాడుతూ పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని బాలింతలకు, గర్భవతులకు ,చిన్న పిల్లల ,తల్లిదండ్రులకు సూచనలు చేశారు. గుడ్డు పాలు ,ఆకుకూరలు, తీసుకోవాలని సమతుల్యతమైన ఆహారం ద్వారా రోగనిరోధక శక్తితో పాటు ఆరోగ్యంగా ఉంటారని పిల్లలు తల్లులు ఆరోగ్యము పై ప్రభుత్వము శ్రద్ధ పెడుతుందని ప్రభుత్వం ద్వారా వచ్చే సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు .అనంతరము పిల్లలకు అక్షరాభ్యాసనము గర్భవతులకు ,శ్రీమంతాలు ,చిన్న పిల్లలకు అన్నప్రాసన జరిగాయి. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి క్లస్టర్ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను తనిఖీ చేసిన మున్సిపల్ కమీషనర్



**కరీంనగర్ టౌన్, అక్టోబర్, 13( ప్రజాజ్యోతి):**దీపావళి పండగను పురస్కరించుకుని స్మశాన వాటికలో తగిన ఏర్పాట్లు చేయాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ లో సోమవారం రోజు నగరంలో పర్యటించారు. పారిశుధ్యంలో భాగంగా నగరంలో పలు చోట్ల పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో గల స్మశాన వాటికను అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. స్మశాన వాటిక పారిశుధ్య పనుల పై సూచనలు చేస్తూ దీపావళి పండగకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ ఓ సుమన్, సానిటేషన్ సూపర్ వైజర్ శ్యామ్, , జవానులు పాల్గొన్నారు.

## గాయపడ్డ విద్యార్థికి పరామర్శ

**-టిజిపిప రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు**

**ధర్మారం,అక్టోబర్ 13(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండల కేంద్రానికి చెందిన విద్యార్థి చిలుముల సాయి చరణ్ 11వ తేదీ శనివారం రోజున ద్విచక్ర వాహనం పట్టుకొని రోడ్డు దాటుతుండగా మంథని పట్టణానికి చెందిన రాజేందర్ తన కారును అజాగ్రత్తగా నడుపుతూ వేగంగా వచ్చి డీ కొట్టాడు. సాయి చరణ్ కు తల వెనుక భాగం కుడి కాలుకు తీవ్ర రక్త గాయాలు కాగా కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చాడు. సోమవారం రోజున తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి దార మధు విద్యార్థి ఇంటికి వెళ్లి తన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించారు. వారి వెంట యూనియన్ నాయకులు ఉన్నారు.



# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), అక్టోబర్-13:** పెద్దపెల్లి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి పనులకు ఎస్.ఎం.సి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాల ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలో స్పష్టమైన మార్పు కనిపించే దిశగా అభివృద్ధి పనులు జరగాలని, అభివృద్ధి పనులు పూర్తి చేసిన తర్వాత వచ్చే మార్పును ప్రజలకు వివరించాలని అన్నారు. జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన నూతన తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, డిసెంబర్ చివరి వరకు తహసిల్దార్ భవనాలు అందుబాటులోకి రావాలని, అవసరమైన మేర నిధులను నేరుగా అందిస్తామని, అనవసరంగా పనులు ఆలస్యం చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం అభివృద్ధి పనులు ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు పూర్తయ్యేలా చూడాలని, పూర్తి చేసిన పనులకు సంబంధించి ఎంబి రికార్డింగ్స్ నమోదు చేసి వెంటనే సమర్పించాలని అన్నారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ పరిధిలో మంజూరైన వివిధ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్ చివరి దశలో ఉన్న పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మరమ్మతు పనుల పురోగతి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటిని సత్వరమే పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడిలో పోషణ మాసం కార్యక్రమం

**-మహిళలతో పోషణ మాసం ప్రతిజ్ఞ-ఐసిడిఎస్ సూపర్ వైజర్ బ్లాండిన**



**ధర్మారం,అక్టోబర్13(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని పత్తిపాక గ్రామం అంగన్ వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ బ్లాండిన హాజరై గర్భిణీలకు,బాలింతలకు అవగాహన కల్పించారు. మహిళలతో పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు.ఈసందర్భంగాబ్లాండిన ాట్లాడుతూ...పోషకాహారం ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు.పిల్లలకు అన్న ప్రసన్న,అక్షరాభ్యాసం చేశారు.ఆహారంలో చక్కెర నూనె తగ్గించి వాడుకోవాలని కోరారు.తల్లులు చిన్నారులకు మానసిక శారీరక ఎదుగుదల సక్రమంగాఉండేలా చూసుకోవాలన్నారు. గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు పోషకాహారాం ఉన్న ఆహారం తీసుకోవాలన్నారు.గర్భిణుల్లో రక్తహీనత ఉండటంతో పుట్టబోయే బిడ్డలపై ప్రభావం పడుతుందన్నారు.తల్లులు పోషకాహారం తీసుకోవడం వలన చిన్నారులు వ్యాధుల బారిన పడకుండా ఉంటారనితెలిపారు.పోషకాహారంఉన్న ండ్లు,కూరగాయలు,గుడ్లు తీసుకుంటే రక్తహీనత,పోషకాహార లోపాలు ఉండవని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,ఎం.ఎల్.హెచ్.పి శ్రీలత,ఏ.ఎన్.ఎం. లక్ష్మి,అంగన్వాడీ టీచర్లు ఎన్.వరలక్ష్మి, ఏ.వినోద,టి.వద్మ,ఏ.దేవేంద్ర,ఆశాకార్యకర్తలు లజ,సరిత,గంగాదేవి,బాలింతలు,తల్లులు,గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో మంజూరు చేయాలి

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ**



**గోదావరిఖని , అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** స్వశక్తి సంఘాలకు,వీధి వ్యాపారులకు ప్రభుత్వ పథకాల ద్వారా రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు బ్యాంకు అధికారులు సహకరించాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ అన్నారు.రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం పట్టణ స్థాయి బ్యాంకు అధికారుల కమిటీ (టి ఎల్ బి సి) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీనియారిటీ ప్రాతిపదికన స్వశక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీ,వీధి వ్యాపారులకు పిఎం స్వనిధి రుణాలను మొదటి,రెండవ,మూడవ విడతలు సకాలంలో మంజూరు చేయాలని కోరారు.లబ్ధిదారుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయడంతో పాటు ఋణ ప్రక్రియ పూర్తి చేయడానికి అనుకూలంగా ఉండడానికి బ్యాంకులో లబ్దిదారుల డాక్యుమెంట్లు కూడా సకాలంలో సమర్పించాలన్నారు.రుణాలను రికవరీ చేయడంలో బ్యాంకు అధికారులకు సి ఓ లు, ఆర్ పి లు సహకరించాలని సూచించారు.ప్రభుత్వం విధించిన లక్ష్యం ప్రకారం రుణాల మజూరుకు బ్యాంకు అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎస్ హెచ్ జి లు, ఎస్ ఎల్ ఎఫ్ లు చురుగ్గా పని చేసేలా చూడాలన్నారు.తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడేందుకు వ్యాపార యూనిట్లు స్థాపించుకునే దిశగా స్వశక్తి మహిళలను చైతన్య పరచాలన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత ఉన్న ప్రతి స్వశక్తి సంఘానికి,వీధి వ్యాపారికి బ్యాంకర్లు రుణం ఇవ్వాలని,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి హెచ్ వెంకటేష్ అన్నారు.స్వశక్తి సంఘ సభ్యులు బ్యాంకు రుణం పొందడంలో ఇబ్బందులు ఎదురయితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్,డిప్యూటీకమిషనర్నాయిని వెంకట స్వామి,మెప్మా టి ఎం సిమౌనిక,బ్యాంకుఅధికారులుశావణ్కుమార్,ఎన్.కిషన్రెడ్డి,నిషాని రఘా,విష్ణు కుమార్,డి.వెకటి,యేగోంకర్,నరేష్,ఎంఎస్ రాజ్,లవ్ కుమార్,స్వాతి,జి.భీమేష్,సి ఓ లు ఊర్మిళ,ప్రియ దర్శిని,శమంత,ఆర్ పి లు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల మహాసభను విజయవంతం చేయండి

**సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి**

**కొనరావుపేట: అక్టోబర్.13(ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, కార్మికుల మహాసభను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి కోరారు. కొనరావుపేట మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామపంచాయతీ కార్మికుల 5 వ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక కార్మికులతో కలిసి సోమవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ.. పారిశుద్ధ్య పనులు నిత్యం చేస్తూ వారి ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా పనులు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని అన్నారు. కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యతఅని తెలిపారు. ఈనెల 24, 25 తేదీల్లో మహబూబాబాద్



జిల్లా కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు, పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి మీద దాడి హే ఏమైనా చర్య

**నిందితునిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి.**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబల రాజేందర్ మాదిగ**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), అక్టోబర్ 13:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి మీద దాడి హే ఏమైనా చర్య అని, దాడికి పాల్పడిన నిందితునిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబల రాజేందర్ మాదిగ డిమాండ్ చేశారు .భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడి నిరసిస్తూ సోమవారం పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ మాదిగ, మాట్లాడుతూ అక్టోబర్ 7 రోజున భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న విషయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూ విసిరి దాడికి పాల్పడ్డారు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది ఈ దాడి ప్రజాస్వామ్య స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేసింది దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి అందుకే అహం పూరితంగా ఈ దాడికి తెగపడ్డారు. కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద



తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి అలాగే దాడి వెనుకున్న శక్తులను గుర్తించి వారికి శిక్ష పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి అందుకోసం సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామ్య దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జిలను దర్యాప్తు కోసం నియమించాలి అలాగే ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయస్థానంలో పునరావతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ అంబాల నరేష్, టౌన్ అధ్యక్షులు పెర్క సాగర్,మంథని చందు, పల్లె బాపు, కన్నూరి ధర్మేందర్, అగ్గిమల్ల కొమురయ్య, నేరమట్ల రామస్వామి, కాంపెల్లి రాజేశం లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాను, బైకు ఢీ : ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**చొప్పదండి, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం ఆర్నకొండలో ఆదివారం రాత్రి అంబేద్కర్ విగ్రహం సమీపంలో జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై నరేష్ రెడ్డి వివరాల ప్రకారం కరీంనగర్ నుండి లక్షెట్టిపేట వెళుతున్న పాల వ్యాను ఎదురుగా వస్తున్న బైకును ఢీ కొట్టింది. దీంతో బైక్ పై వస్తున్న సుల్తానాబాద్



మండలం పూసాల చెందిన మెరుగు సాయికిరణ్( 28 )అక్కడికక్కడే మృతి చెందగా జడల మహేష్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. మృతుడి తండ్రి మెరుగు శంకరయ్య ఫిర్యాదు మేరకు వ్యాన్ డ్రైవర్ రాజు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# దశదిన కర్మలకు హాజరైన సమతా సైనికులు

**ఎన్టిపిసి, (ప్రజా జ్యోతి), అక్టోబర్ 13:** స్థానిక ఎన్టిపిసి భీమునిపట్నం కు చెందిన మూడవ డివిజన్ మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ తండ్రి కుమ్మరి రాములు దశదిన కర్మలకు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్వల్ దుర్గం నగేష్ తమ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమ్మరి రాములు చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. రాములు



పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, గూడూరి లవన్ కుమార్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ కోల్ మైన్ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయండి

**- డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు**




**రామగిరి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) :** రామగుండం కోల్ మైన్ ప్రాజెక్ట్ పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని, ప్రాజెక్ట్ పురోగతిని మరింత వేగవంతం చేయాలని సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం రామగుండం-3 ఏరియా జీఎం కార్యాలయంలో రామగుండం%-%3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావు తో పాటు సంబంధిత అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆర్జీ కోల్ మైన్ ప్రాజెక్ట్, ఓసిపి%-%2 ఉపరితల గని పనులు, సి%-%5 ఓబి (మట్టి వెలికితీత) పురోగతిని సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాజెక్ట్ పనులు నిర్దేశిత గడువులో పూర్తి కావాలంటే స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతతో వ్యవహరించాలనీ, భద్రతతో కూడిన ఉత్పత్తి, రవాణా సాధించడానికి సమన్వయంతో కృషి చేయాలనీ పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా ఆరు నెలల సమయం ఉన్నందున, నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశగా సమిష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన అడ్రియాల లాంగ్వాల్ గని ని సందర్శించి, జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సమావేశంలో రెస్క్యూ జీఎం కె.శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖర్ బాబు, కె.యాదయ్య, ఎస్వోటు జీఎంలు ఎం.రామ్మోహన్, బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, ఎస్టేట్స్ అధికారి ఐలయ్య, ఇంజినీర్లు ఉదయ్ భాస్కర్, చంద్రశేఖర్, రఘురామ్, మేనేజర్లు పాపయ్య, కె.వి.రామరావు, పెంచలయ్య, సుధాకర్, సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కుమార్తె జన్మదినం సందర్భంగా

# మొక్కను నాటిన గౌడ సత్తన్న

**రామగిరి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):**పర్యావరణ పరిరక్షణపై అవగాహన



పెంచే లక్ష్యంతో సింగరేణి ఉద్యోగి, పర్యావరణ ప్రేమికుడు గౌడ సత్తన్న ఆదివారం తన కుమార్తె వైష్ణవిలిలి పుట్టినరోజు సందర్భంగా సెంటనరీ కాలనీ మార్కెట్ ఏరియాలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎఎస్ఐ వినోద్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని, ఒక్కొక్కరి చొరవతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. సత్తన్న మాట్లాడుతూ పిల్లల పుట్టినరోజులను కేక్ కటింగ్ కంటే చెట్లు నాటుతూ జరుపుకోవడం వల్ల వారికి ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు.

# బండ లింగంపల్లిలో బాకీ కార్డుల పంపిణీ

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 13 ప్రజా జ్యోతి:** ఎల్లారెడ్డిపేట మండలం లోని



బండలింగంపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల నుంచి నేటి వరకు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో బాకీ పడిన లిస్టును కార్డు రూపంలో ప్రతి ఇంటిలో ప్రతి ఓటరుకు వివరించి పంపిణీ చేసినట్టు బడలింగంపల్లి మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బాలరాజు నర్సగౌడ్ తెలిపారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 13:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ బనావత్ వనజ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.వేములవాడ మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన బండి వెంకటమ్మ ధర్మారం మండలం పత్తిపాక రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 785, 786, మల్లాపూర్ గ్రామం లోని సర్వే నెంబర్ 132 లో గల తమ భూమి ఆక్రమణకు గురైందని, రికార్డులను పరిశీలించి ఆ భూమి తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ధర్మారం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన గండి రాయమల్లు సర్వేనెంబర్ 314 లో ఉన్న ఎకరం ఎనిమిది గంటల భూమి తన కుమారునికి పట్టా చేశానని, వృద్ధాప్యంలో తనకు తిండి పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆ భూమి తిరిగి తన పేరు మీద పట్టా చేయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.డి.ఓ కు రాస్తూ సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన రాజేశ్వరి తమకు భూమి లేదని, ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన బి.లావణ్య తనకు కల్వచర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, తనకు భూమి రత్నాపూర్ గ్రామంలో ఉందని అక్కడ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు రాజన్నదర్శనంలో ఇబ్బంది లేకుండా చూడాలి

**కోనరావుపేట: అక్టోబర్. (ప్రజా జ్యోతి):** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని బిజెపి మండల అధ్యక్షులు మీర్యాల్కర్ బాలాజీ



పేర్కొన్నారు. సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అభివృద్ధికి ఏనాడు భారతీయ జనతా పార్టీ అడ్డు కాదని అన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కొందరు కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాజన్న దర్శనంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన భాజపా నాయకులు బ్యాజాప్తా నిలబడి భక్తులకు దర్శనం చేయిస్తామన్నారు. గుడి గురించి తెలియని,గుడి మెట్లు ఎక్కని వారు, శివయ్య దర్శనం గురించి మాట్లాడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. పేదల దేవుడు రాజరాజేశ్వరస్వామి దర్శనంలో భక్తులకు ఏవైనా ఇబ్బందులు జరిగితే ఆ స్వామి వారికి తగిన బుద్ధి చెప్పాలని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం, ప్రధాన కార్యదర్శి సురేష్, ఉపాధ్యక్షులు పరుశురాం, సీనియర్ నాయకుడు జింక వెంకటి శంకర్ పరుశు రాములు,మల్లేశం,రమేష్, వివేక్ నాయకుల తదితరులు పాల్గొన్నారూ

# త్వరితగతిన జడ్పి కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-జడ్పి కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), అక్టోబర్ -13:** త్వరితగతిన ఆరు నెలలోగా జడ్పి కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణం అవుతున్న జడ్పి కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నాణ్యతతో జరగాలని, నిర్దేశిత గడువు ఆరు నెలల లోగా నిర్మాణ పనులు పూర్తి కావాలని అన్నారు. జెడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నాణ్యతలో రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ నరేందర్, ఈఈ



పంచాయతీరాజ్ గిరీష్ బాబు, తహసీల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువతకు ఉపాధి కల్పనకు మంథనిలో రూ.40కోట్లతో ఏటీసీ సెంటర్

**పుట్టపాకలో శ్రీపాద స్మారక బస్ షెల్టర్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**



**మంథని, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పించేందుకు మంథనిలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను 40 కోట్లతో ఏర్పాటు చేయబోతున్నామని ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం సాయంత్రం మంథని మండలం పుట్టపాక గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్- రమాదేవి దంపతులు తమ సొంత నిధులతో నిర్మాణం చేసిన స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు స్మారక బస్ షెల్టర్ ను ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ తో నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఇందులో చదువుకునే విద్యార్థులకు వారి కుటుంబం పై భారం పడకుండా రూ .2వేల స్టైఫండ్ ఇస్తామన్నారు. గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేందుకు ఎంతోమంది పారిశ్రామికవేత్తలతో మాట్లాడి ముందుకు తాగుతున్నామన్నారు. మహబూబ్ పల్లి నుంచి తోటగోపయ్యపల్లి వయా లక్ష్మీపూర్ కు రైతుల సౌకర్యార్థం రోడ్డు నిర్మించాలని కొత్త శ్రీనివాస్- రమాదేవి దంపతులు అడిగిన వెంటనే 2028 లోగా రోడ్డు నిర్మించి ఓట్లు అడుగుతానని శ్రీధర్ బాబు వాగ్దానం చేశారు. పుట్టపాక గ్రామంలో గల్లి గల్లి కి సిమెంట్ రోడ్లు, చేతి పంపులు, నల్లా లు గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పుట్టపాక నుంచి మహబూబ్ పల్లి బీటీ రోడ్డు వేయడం జరిగిందన్నారు. పుట్టపాకలో బస్సు షెల్టర్ ను ప్రారంభించడానికి వచ్చిన మంత్రి శ్రీధర్ బాబుకు ఈ ప్రాంత ప్రజలు నీరాజనం పలికారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మంత్రి శ్రీధర్ బాబుకు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ముందుగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, టీజిఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆజీఖాన్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, సింగిల్ విండో డైరెక్టర్లు కొత్త శ్రీనివాస్, పెద్దిరాజు ప్రభాకర్, రావికటి సతీష్ కుమార్, కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, నాయకులు పేరవేన లింగయ్య,శ్రీరాంబట్ల శ్రీనివాస్, శ్రీపతి బానయ్య, జనగామ నర్సింగరావు, సేగ్గం రాజేష్, వోడ్నాల శ్రీనివాస్, సాధుల శ్రీకాంత్, చాట్లపల్లి సంతోష్, ఎడ్ల శ్రావణ్, కన్నూరి సుదర్శన్, సవాయి గణేష్ అయిలి శ్రీనివాస్, హుసేన్ భీ, ఆరేల్లి కిరణ్ గౌడ్, రేపాక శ్రీకాంత్, ఆర్డీవో సురేష్ ఎమ్మార్వో, ఆర్టీసీ డిఎం, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోనరావుపేటలో ప్రజా పాలన ప్రభుత్వ చిత్రపటానికి పాలాభిషేకం



**కోనరావుపేట: అక్టోబర్ .13(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బిజెపి నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. బిజెపి నాయకులు సీఎం దిష్టిబొమ్మను దహనం చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రజా పాలన వచ్చినప్పటినుండి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలకు చెమటలు పడుతున్నాయని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ప్రతిపక్షాలు తట్టుకోలేకపోతున్నాయి అన్నారు. 50 ఏళ్లు పాలించిన నాయకులు చేయని అభివృద్ధిని ఆది శ్రీనివాస్ చేస్తున్నారన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ రాజన్న ఆలయానికి నూతన హంగులతో అభివృద్ధి అగ్రవర్ణాలకు చెందిన బిజెపి,బీఆర్ఎస్ నాయకులు తట్టుకోలేక అభివృద్ధిని అడ్డుకునేందుకు రాజకీయం చేస్తున్నారన్నారు. భక్తులకు రాజన్న దర్శనానికి ఎలాంటి అంతరాయం లేదని పదేపదే చెబుతున్న బిజెపి నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదని మరోసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య,జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, కర్రోల్ల భాస్కర్, రుక్మిణి ,రవీందర్ ,సత్యం,వెంకన్న, ప్రభాకర్, ప్రదీప్ నాయకులు పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలి

**- పూడూర్ లో బీసీ సంఘాల ఆందోళన**



**కొడిమ్యాల,అక్టోబర్ 13,(ప్రజాజ్యోతి):** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కొడిమ్యాల మండలం బీసీ సంఘాల ఆధ్వర్యంలో జగిత్యాల-కరీంనగర్ నేషనల్ హైవే పై పూడూరు వద్ద రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అగ్రవర్ణాలు బీసీల రిజర్వేషన్లను అడ్డుకున్నాయని,జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.రిజర్వేషన్ల పైన ఏ పార్టీ నాయకులకు కూడా చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి ఆగిపోయిందని ఆరోపించారు.ఈ రాస్తారోకోలో మండలంలోని అన్నిపార్టీల నాయకులు,బీసీ కులసంఘాల నాయకులు బింగి మనోజ్,రాచకొండచంద్రమోహన్,పులివెంకటేష్,తిరుపతి,రాజశేఖర్,స్రవంతి,తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ యాప్ లతో ప్రజలను మోసం చేస్తున్న కేటుగాళ్ళు

**-అధిక లాభాపేక్షతో పెట్టుబడులు పెట్టి అమాయక ప్రజలుమోసపోతున్నారుజి**

**-మోసగాళ్లను గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం అభినందించదగ్గ విషయం**

**-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**



**జగిత్యాల టౌన్,అక్టోబర్ 13,ప్రజాజ్యోతిః** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం సమావేశంలో మాట్లాడుతూ అధిక లాభాపేక్షతో పెట్టుబడులు పెట్టి అమాయక ప్రజలు మోసపోతున్నారు.ఫేక్ యాప్ ల ద్వారా అధిక లాభాపేక్షను ఎర చూపి, గ్రామీణ ప్రజలతో పాటు వివిధ హోదాల్లో ఉన్నవారు సైతం మెట్ ఫండ్, యు బిట్ లలో చైన్ విధానంలో పెట్టుబడులు పెట్టి మోసపోతున్నారు అని అన్నారు అలాగే పెట్టుబడి దారులకు విదేశీ యాత్రలు లక్సరి వసతులు కలిపించడం ద్వారా ఇలా వసతుల పేరిట అమాయక ప్రజలు ఆకర్షితులు అవుతున్నారు.గతంలో ఫైనాన్స్ కంపెనీలు రెగ్యులేటరీ లేదు ప్రస్తుతం క్రిప్టో కరెన్సీ పేరిట నకిలీ యాప్లు, వెబ్సైట్లు విస్తరించాయి.ఆర్ బి ఐ అనుమతులు లేకుండా చేపట్టే ఏ ఆర్థిక కార్యక్రమాలు అయినా చట్ట విరుద్ధమే. కేవలం జగిత్యాల జిల్లా లోనే సుమారు వెయిల కోట్లు మోసపోయినట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. పెట్టుబడుల దారులు ఏవిధమైన రశీదులు లేకుండానే పెట్టుబడులు పెడుతున్నారు.క్షణాల వ్యవధిలో యాప్ లు తొలగిస్తూ ఆధారాలు లేకుండా చేస్తున్నారు.ఈ మధ్య కాలంలో జగిత్యాల పోలీసు యంత్రాంగం కేసులు నమోదు చేయడం అభినందించ దగ్గ విషయం.నకిలీ యాప్ లలో పెట్టుబడులు పెట్టీ మోసపోయిన వారు పోలీసుల దృష్టికి వచ్చేది ఒక్క శాతం కూడా లేదు.ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావడం లేదు.రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, జూదం అరికట్టేందుకు చర్యలు చేపడుతోంది.చట్ట పరమైన చర్యలు తీసుకోవడం తో పాటు, రికవరీ అవుతుందో లేదో అని భయపడి కేసు పెట్టేందుకు ముందుకు రావడం లేదు.నకిలీ యాప్ లలో అమాయక ప్రజలను పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించిన వారి ఆస్తులు జప్తు చేయాలి.పోలీసులు కేసులు నమోదు చేయడంతోపాటు రికవరీ చేస్తామనే విశ్వాసం బాధితుల్లో కల్పిస్తేనే ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తారు.రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు తగ్గిపోయి, ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది.ఆర్ బి ఐ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఆర్థిక కార్యకలాపాలు దేశ ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం చూపుతుంది.దేశ రక్షణ తో పాటు ఆర్థిక వ్యవస్థ రక్షణ కూడా ప్రధానం.రాష్ట్ర పరిధిలో ఏ మేరకు నిలుపుదల చేస్తాం.అని పరిశీలించి ఆర్థిక మోసాలు అరికట్టేలా చర్యలు చేపట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.కేంద్ర హోమ్ శాఖ, ఆర్థిక శాఖ సైతం నకిలీ యాప్ లు, వెబ్సైట్ లలో పెట్టుబడులను అరికట్టేలా చొరవ తీసుకోవాలి.
నకిలీ యాప్ లలో పెట్టుబడులు పెట్టీ మోసపోవడం జగిత్యాల జిల్లాకే పరిమితం కాలేదు.

# గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**-బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**




**జగిత్యాల క్రైమ్,అక్టోబర్ 13,ప్రజాజ్యోతిః** జగిత్యాల జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులను సూచించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# రాష్టస్థాయి వాలీబాల్ పోటీకి మల్లాపూర్ విద్యార్థి

**మల్లాపూర్ అక్టోబర్ 13,ప్రజాజ్యోతి:** రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఎస్ జిఎఫ్ వాలీబాల్ పోటీలకు మల్లాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థి సార రుత్విక్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పిఈటి విక్రమ్ మాట్లాడుతూ సిరిసిల్లలో జరిగిన జోనల్ వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభకనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రుత్విక్ వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రమోహన్ రెడ్డి, పీఈటీ విక్రమ్,ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రుత్విక్ ని పలువురు నాయకులు అభినందించి సన్మానం చేశారు.



# తాగునీరు లేక ప్రజల ఇక్కట్లు

**- గ్రామంలో పడకేసిన పారిశుధ్యం - ఆ వైపు కన్నెత్తి చూడండి కార్యదర్శి.**

**మల్లాపూర్ అక్టోబర్ 13,ప్రజాజ్యోతి:** గ్రామ ప్రజలకి తాగునీటి సమస్య ఎనిమిది రోజుల నుండి ఉన్నప్పటికీ ఆ గ్రామ కార్యదర్శి ఆ వైపు కన్నెత్తి చూడకపోవడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కొత్త ధామ్ రాజ్ పల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రాక,ఇల్లలోకి వచ్చే మంచినీటి మోటర్ కాలిపోవడంతో ఎనిమిది రోజులు నుండి నీళ్లు వస్తలేవని కార్యదర్శి కి పలుమార్లు చెప్పిన స్పందించడం లేదని వాపోతున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఇల్లెందుల కాంతాయ చారి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వార్డుని సందర్శించి సమస్యలు తెలుసుకోవాల్సిన కార్యదర్శి కార్యాలయంలోనే ఉంటూ పాలన సాగిస్తున్నారని గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగితే వాటి గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా పారిశుద్ధ్యం పడకేసిందని అయినప్పటికి కార్యదర్శి ఆ వైపు కన్నెత్తి చూడటం లేదని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

# పాఠశాల పరిసరాలు పరిశుభ్రం

**మల్లాపూర్ అక్టోబర్13, ప్రజాజ్యోతి:** మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాముల కలకలం పై అక్టోబర్11న ప్రచురించిన వార్త కథనాలకు అధికారులు స్పందించారు. హుస్సేన్ నగర్ పంచాయతీ కార్యదర్శి షద్దాన్ ఫిర్దోస్ ప్రాథమిక పాఠశాల పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలను తొలగించి శానిటేషన్ చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ.. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా వుంచుతామని ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపడతామని అన్నారు.



# నేడు టౌన్ 3 సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**జగిత్యాల అర్బన్, అక్టోబర్ 13, ప్రజాజ్యోతిః** జగిత్యాల పట్టణములోని జగిత్యాల టౌన్-3 సెక్షన్ పరిదిలోని భవానినగర్,బుడుగజంగాలకాలని,అయ్యప్పగుడి,శాంతినగర్, పద్మనాయక దగ్గర,కరీంనగర్ డైరీ, కరీంనగర్ రోడ్ఏరియా, నర్సింగాపూర్ రోడ్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఏరియాలో 2025 అక్టోబర్ 14 మంగళవారం రోజున 11 కేవి డైరీ ఫీడర్ పైన చెట్ల కొమ్మలు తొలగించుట కొరకు విద్యుత్ సరఫరానిలిపివేయబడును కావున వినియోగదారులు మాతో సహకరించగలరు అని కె. గంగారం డివిజనల్ ఇంజినీర్ విద్యుత్ శాఖ జగిత్యాల వారు కోరారు.



# హత్య,హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్టు

**-ఈ నెల 7న గర్షకుర్తిలో వృద్ధ దంపతులపై హత్యాయత్నం**

**-దొంగిలించిన బంగారు ఆభరణాలు,మత్తు మాత్రలు స్వాధీనం**




**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 13,ప్రజాజ్యోతి:** ఈ నెల 7న గర్షకుర్తి గ్రామంలో ఇద్దరు వృద్ధ దంపతులపై హత్య,హత్యాయత్నానికి పాల్పడి బంగారు ఆభరణాలు దొంగిలించిన కేసులో నిందితుడుని సోమవారం కరీంనగర్ పోలీసులు అరెస్టు చేశారు,రూరల్ ఏ.సి.పి విజయ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.కరీంనగర్ జిల్లా, గంగాధర పోలీసు స్టేషన్ పరిధిలోని గర్షకుర్తి గ్రామంలో ఇటీవల జరిగిన వృద్ధ దంపతులపై హత్యాయత్నం, హత్య కేసులో గంగాధర పోలీసులు కీలక పురోగతి సాధించారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు కత్తి శివ (37) ను అరెస్టు చేసి, అతని వద్ద నుండి దొంగిలించిన బంగారు ఆభరణాలు నేరానికి ఉపయోగించిన మత్తు మాత్రలను, సెల్ పోన్ ను స్వాధీనం చేసుకున్నారు.గర్షకుర్తి గ్రామానికి చెందిన గజ్జల శంకరయ్య (76), అతని భార్య గజ్జల లక్ష్మి (70) అనువారు ఒంటరిగా ఉంటున్నారు.వారి ఇంటికి సమీపంలో ఉండే నిందితుడు కత్తి శివ అనునతను అప్పుడప్పుడు వారికి బయట నుండి మందులు, అవసరము ఉండే ఇంటి సామానులు తెచ్చి ఇచ్చి సహాయపడేవాడు.శివ ఈ మద్య ఆన్ లైన్ లో బెట్టింగ్ లు, పేకాట లాంటి వాటికి అలవాటు పడి, అప్పులు ఎక్కువ అయి, ఖర్చులు, జల్సాల నిమిత్తం డబ్బులు అవసరము అయి, గజ్జల శంకరయ్య మరియు లక్ష్మి లను చంపి, లక్ష్మీ మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును దొంగిలించాలని పథకం వేశాడు. కానీ వారిని డైరెక్ట్ గా హత్య చేస్తే దొరికిపోయి తనకు శిక్ష పడుతుందని, వారికి తెలియకుండా, వృద్దులు వాళ్ళకే ఏదో అనారోగ్యం వచ్చి చనిపోయారు అని క్రియేట్, చేసి, వాళు ్ళ చనిపోయిన తరువాత బంగారం దొంగతనం చేయాలన్న ఉద్దేశ్యముతో, ప్లాన్ ప్రకారం తాను గతంలో ముంబైలో కల్లు దుకాణంలో పని చేస్తున్నప్పుడు, కల్లు దుకాణము యజమాని మత్తు కోసం కల్లులో కలిపే టాబ్లెట్లు ఎవరికి తెలియకుండా దాచుకుని, ప్లాన్ ప్రకారం అక్టోబర్ 7, 2025 ఉదయం 08:30 గంటల సమయంలో, శంకరయ్య, లక్ష్మిలకు జ్వరం, జలుబు,దగ్గు ఒళ్లు నొప్పులు ఉన్నాయని తెలుసుకొని, వారి ఇంటికి తన దగ్గరున్న మత్తు మాత్రలు ఆ వృద్దుల వద్దకు తీసుకపోయి, ఇవి వేసుకుంటే మీ జ్వరం,జలుబు,దగ్గు ఒళ్లు నొప్పులు వెంటనే తగ్గుతాయని నమ్మించి, అ ఇద్దరు వృద్దులు ఒక్కొక్కరు ఆరు మాత్రలు చొప్పున మింగేలా చేశాడు. అవి మింగిన సుమారు రెండు గంటల తరువాత ఆ ఇద్దరు వృద్దులు మత్తులోకి అపస్మారక స్తితిలోకి వెళ్లిన తర్వాత, నిందితుడు వారి ఇంటికి వెళ్ళి, లక్ష్మి మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును దొంగిలించి పరారయ్యాడు. అనంతరం అదే రోజు గ్రామంలోని కట్ల శ్రీనివాసాచారి అనే గోల్డ్ స్మిత్ వద్ద ఆ బంగారాన్ని అమ్మి రూ.1,85,000/- నగదు తీసుకున్నట్లు విచారణలో నిందితుడు అంగీకరించాడు. ఆ బంగారం కొన్నటువంటి శ్రీనివాసాచారి వద్ద గతములో కత్తి శివ తన బార్య బంగారు నగలు అమ్మయినందున, అతను నమ్మి, ఆ బంగారం కొని, శివకు డబ్బులు ఇవ్వడం జరిగినది. బంగారం వ్యాపారి ఇచ్చిన డబ్బులు శివ తన అప్పులు తీర్చుకోవడం, పేకాట, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కోసం ఆ డబ్బును ఖర్చు చేసినట్లు తెలిపాడు. అపస్మారక స్థితిలో ఉన్న వృద్దులు శంకరయ్య,లక్ష్మిని సాయంత్రం ఆసుపత్రికి తరలించగా, అక్టోబర్ 08న మధ్యాహ్నం శంకరయ్య చికిత్స పొందుతూ మరణించాడు. వృద్దురాలు లక్ష్మి ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగా ఉన్నది.కేసును ఛేదించిన సిఐ ప్రదీప్ కుమార్,ఎస్ ఐ వంశీకృష్ణ,హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ గంగాధర,చారి లు జంపన్న, అరవింద్ లను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందించారు.

# అనుమతులు లేని నిర్మాణలపై కలెక్టర్ ఫిర్యాదు చేసిన భాజపా మాజీ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 13( ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న (ఖబ్రస్తాన్) స్మశాన వాటిక ముస్లింల కోసం ప్రభుత్వం వారికి స్మశానం కొరకు వాడుకోవడానికి భూమిని కేటాయించడం జరిగినదిని ఖబరస్తాన్ కోసం కేటాయించిన ఇట్టి భూమిలో గత ప్రభుత్వ హాయంలో గుసూల్ ఖానా (ఇబాదత్ ఖానా) నిర్మించడం జరిగింది ముస్లింలు వారి అంతక్రియల కోసం వారి సంప్రదాయ పద్ధతుల పరంగా ఉపయోగించుటకు మాత్రమే నిర్మించడం జరిగింది. కానీ కొంతమంది ముస్లింలు గుసూల్ ఖానాను కబ్జా చేయాలనే దురుద్దేశంతో ఎలాంటి అనుమతులు లేకుండా గుసూల్ ఖానా పై మసీద్ నిర్మాణం చేస్తున్న క్రమంలో గతంలో కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగినది. అట్టి ఫిర్యాదు మేరకు గౌరవ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అట్టి నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆదేశించారు అయితే మళ్లీ ఇప్పుడు మజీద్ కమిటీ వర్గం అక్కడ జమాత్ ప్రారంభించే ప్రయత్నం చేస్తున్నారు.అట్టి ఖబ్రస్తాన్ చుట్టుపక్కల ప్రాంతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ప్రభుత్వ ఆసుపత్రి, గ్రంథాలయం మరియు మూడు జూనియర్ కోర్టుల సముదాయం కలదు అదేవిధంగా అక్కడ పురాతనమైన శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయం కలదు ఇక్కడ జామత్ ప్రారంభమైనట్లయితే ప్రతిరోజు లౌడ్ స్పీకర్ నుండి వచ్చే శబ్దం ద్వారా అందరికీ ఇబ్బందిగా మారుతుందని,మత కల్లోలం జరిగే అవకాశాలు వుంటాయని కావున ఎలాంటి అనుమతులు లేకుండా ఇక్కడ అక్రమంగా నిర్మిస్తున్న మజీద్ భవన కట్టడంపై చర్యలు తీసుకుంటూ ఆ మజీద్ భవన నిర్మాణం చేపడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని పిర్యాదు చేశారు.

# రైతుకు ఆర్థిక సహాయ చెక్కును అందజేసిన సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి



**కొనరావుపేట:అక్టోబర్.13(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన రైతు స్వామి దాస్ ఆవు విద్యుత్ షాక్ తో మృతి చెందగా సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి నష్టపరిహారం కింద 40 వేల చెక్కును అందజేషారు ఇ కార్యక్రమంలో సెస్ ప్రతినిధులు సోలుపాటి బాపు రెడ్డి, బెండెం శ్రీనివాస్ రెడ్డి. గ్రామ రైతులు కొమురయ్య, మల్లారెడ్డి, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి, జగన్,రాజు,వెంకటేష్, చంద్రారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాజు.నాయకులు అనుపాటి భూరెడ్డి మల్యాల దేవయ్య సెస్ ఏఈ దివ్య లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం ఉన్నారు.

# ఆరో వార్డులోని వైన్స్ వల్ల ఇబ్బందులు



**చొప్పదండి, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** చొప్పదండి లోని శుక్రవారం సంత సమీపంలోని వైన్ షాపు వల్ల తాము తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆరో వార్డు ప్రజలు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. పక్కనే నివాస గృహాలు, గ్రంథాలయం ఉన్నాయని, మందుబాబులు న్యూసెన్స్ చేస్తున్నారని తెలిపారు. మహిళలు,పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా ఇదే తంతు కొనసాగుతుందన్నారు. సెంట్రల్ లైటింగ్ పనులు నడుస్తుండడంతో వైన్స్ ముందు పార్కింగ్ లేక తమ ఇళ్ళ ముందు వాహనాలు నిలుపుతున్నారని చెప్పారు. ఎక్సైజ్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దళారుల ప్రమేయం లేకుండా సీఎంపిఎఫ్ సేవలు

**సిఎంపిఎఫ్ అర్జీ1 రీజినల్ కమిషనర్ హరి పచౌరి**




**గోదావరిఖని , అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** దళారుల ప్రమేయం లేకుండా నేరుగా సీఎం పిఎఫ్ సేవలు పొందవచ్చునని అర్జీవన్ సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరి తెలిపారు.సోమవారం అర్జీవన్ జీఎం ఆఫీస్ లో సామాజిక భద్రత వినియోగాన్ని హామీగా కల్పించేందుకు ఆర్జీ1 యస్ ఓ టు జియం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రయాస్ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.భవిష్య నిధి పెన్షన్ దావాలను తక్షణ పరిష్కారానికి సంబంధించి చురుకైన చర్యలు తీసుకోవడం ద్వారా జీరో పెండెన్సీ సాధించడం ముఖ్య లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సిఎంపిఎఫ్ అర్జీ1 రీజినల్ కమిషనర్ హరి పచౌరి,ఆర్జీ2 సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ కె.గోవర్ధన్ హాజరయ్యారు.అనంతరం 825 రివైజ్డ్ పిపిఓ ఆర్డర్స్ ను యస్ఓటు జియం కు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్జీ1యస్ ఓ టు జియం చంద్రశేఖర్ ఉద్యోగులకు సంభంధించిన సిఎంపిఎఫ్ నెంబర్ అలాట్ మెంట్,పదవి విరమణ పొందిన ఉద్యోగుల క్లయిమ్స్ త్వరితగతిన పూర్తీ చేయాలని కోరారు.అర్జీవన్ సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరి మాట్లడుతూ ఎలాంటి జాప్యం లేకుండా సింగరేణి ఉద్యోగులకు సంభందించిన సియంపియఫ్ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ను త్వరితగతిన బొగ్గు మంత్రిత్వ శాఖ పూర్తి చేయాలని,ఏరియా జనరల్ శాఖ సంబంధించిన పెండింగ్ వెన్షన్ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.దళారుల ప్రమేయం లేకుండా సీఎం పీఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చునని తెలిపారు.సిఎంపి.ఎఫ్ కు సంబధించి ఏదైనా పెండింగ్ ఉన్నచొ గనుల సంక్షేమాదికారులను సంప్రదించలని కోరారు.నవంబర్ లో ప్రతి ఒక్కరు కూడా పెన్షన్ కోసం జీవన్ ప్రమాణ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,పర్సనల్ అధికారులు వేణు,శ్రావణ్ కుమార్,హన్మంతరావు,ఫిరోజ్ ఖాన్,గనుల సంక్షేమ అధికారులు గణేష్,శ్రీనివాస్,రవీందర్,సీఎంపీఎఫ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**- ఇబ్బందులకు తావులేకుండా ఈవో పర్యవేక్షణ**



**వేములవాడ, అక్టోబర్ 13, (ప్రజాజ్యోతి):** వేములవాడ రాజన్న ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, స్వామి వారికి ప్రీతికరమైన కోడె మొక్కు చెల్లించుకునేందుకు క్యూలైన్లలో బారులు తీరారు. కోడె మొక్కు చెల్లించుకున్న అనంతరం స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, కుంకుమ పూజలు, అన్నపూజలు నిర్వహించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రమాదేవి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపట్టారు.